

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి


గురువారం | 20 | నవంబర్ | 2025 | పేజీలు: 08




## ఆడబిడ్డలకు సారే, చీర

### ఇందిర మహిళా శక్తి చీరల పంపిణి

### సీఎం రేవంత్ రెడ్డి



మేడ్చల్, అక్షిత బ్యూరో : ఆడబిడ్డలకు సారే చీర మన సాంప్రదాయం. సంస్కృతికి ప్రతీక. ఉక్కుమహిళ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని ..మిగతా 2లో

## నమ్మినోళ్ల నట్టేట!

### ఉద్యమకారుల గొంతుక అవ్వాలి

### బిఆర్ఎస్ ఆసరా ఇవ్వలే

### కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోట్లే

### కల్వకుంట్ల కవితకు వినతి



ఖమ్మం/అక్షిత బ్యూరో : నమ్మినోళ్ల నట్టేట ముంచారు. బిఆర్ఎస్ ఆసరా ఇవ్వలేదు. కాంగ్రెస్ సర్కార్ పట్టించు కోట్లేదు. కవితమ్మ మీరైనా మా గొంతుక అవ్వండి. మా వాయిస్ ను ప్రభుత్వానికి వినిపించేలా ..మిగతా 2లో

## ఇందిర ఆశయ సాధనకు కృషి

### ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి, అక్షిత ప్రతినిధి : భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్ను దన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు ..మిగతా 2లో

## దళారులను నమ్మి మోసపోవద్దు

### సీసీఐ కేంద్రాలలోనే పత్తి విక్రయించండి

### మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా బీమా నాయక్



వలిగొండ/ అక్షిత న్యూస్: దళారుల ను నమ్మి పత్తి రైతులు మోసపోవద్దని మార్కెట్ కమిటి ఛైర్మెన్ భూక్యా బీమా నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సాయిగూడెం ఎస్టిఎల్ ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ జిమ్మింగ్ మిల్లును ప్రారంభించి మాట్లాడారు పత్తి రైతులు దళారులను ..మిగతా 2లో

## వయో వృద్ధుల సంక్షేమానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి: వయో వృద్ధుల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం ఆధ్వర్యంలో జరిగిన ముగింపు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ..మిగతా 2లో

## ఇందిర ఆశయ సాధనకు కృషి



**మొదటి పేజీ తరువాయి...**

భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు. ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**మొదటి పేజీ తరువాయి...**

నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే కొనుగోలు చేసి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఎల్ ఎంటర్ప్రైజెస్ యజమాన్యం నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుండు దానయ్య, ముత్యాలు, ఊకుర్తి చంద్రయ్య, మార్కెట్ కార్యాలయ సూపర్వైజర్ రమేష్, సిబ్బంది భాస్కర్, వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంక్షేమానికి చర్యలు




**మొదటి పేజీ తరువాయి...**

ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వృద్ధులు జీవించిన కాలంలో తమ ఆస్తిని తమ పేరు మీదనే ఉంచుకోవాలని ఆమె సూచించారు. వృద్ధులైన తల్లిదండ్రుల ఆస్తిని పిల్లలు తమ పేరు మీదకు మార్చుకున్న తర్వాత నిర్లక్ష్యం చేసి, వారి ఆలనాపాలనా చూడని సంఘటనలు చాలా ఉన్నాయని ఆమె అన్నారు. ఆస్తిని తమ పేరు మీద బదిలీ అయ్యాక సరిగ్గా చూసుకోకపోతే ఆస్తిని తిరిగి పొందడానికి ఆర్డీవో ను కాని, కోర్టును కాని ఆశ్రయించ వచ్చని ఆమె అన్నారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో 60 ఏండ్లు దాటిన వృద్ధుల జాబితా రిజిస్టర్ ను మండల, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉంచాలన్నారు. ప్రస్తుతం జడ్చర్ల లో ఉన్న వృద్ధాశ్రమాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, త్వరలో మహబూబ్ నగర్ పట్టణంలో వృద్ధులు 'డే కేర్' సెంటర్ ను ప్రారంభిస్తామని, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వృద్ధాశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం 22 మంది సీనియర్ సిటిజన్ లను ఆమె శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిర, జడ్పిసిఈఓ వెంకట్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, ఉపాధ్యక్షుడు రాజసింహుడు, నస్కంటి నాగభూషణం, జడ్చర్ల ఫోరం అధ్యక్షుడు నయిమోద్దీన్, నవాబుపేట అధ్యక్షుడు నర్సింహులు, జి.పాండురంగం, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మినోళ్ళ నట్టేట!




**మొదటి పేజీ తరువాయి...**

చూడండి అని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మెమొరాండం అందించారు. ఖమ్మంలోని అమరవీరుల స్థూపం వద్దకు వచ్చిన కవితతో కలసి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఉద్యమకారుల తరుపున తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే అందరి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించాం. ఉద్యమకారులను వాడుకోవాల్సిన కాడికి వాడుకుని వదిలేశారు. కనీసం అమరవీరుల కుటుంబాలను పలకరించిన పాపాన కూడా పోలేదు అని సోమయ్య అన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన ఉద్యమ నాయకుడు నట్టేట వదిలేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మమల్ని గెలిపిస్తే ఉద్యమకారుల సమస్యలు తప్పక పరిష్కరిస్తామని ఇళ్ల స్థలాలతో పాటు పింఛన్లు ఇస్తామని హామీ ఇస్తే రేవంత్ రెడ్డిని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కూడా నమ్మినం. కానీ ఎవరో చెప్పిన మాటలు నమ్మి ఇతను కూడా కేసీఆర్ పందాలోనే ప్రయాణం చేస్తున్నాడు అని ఆరోపించారు. సుందరీకరణ పేరుతో మూసి నదిలో కోట్ల రూపాయలు పోస్తున్నారు. ఆదాల పోటీల పేరుతో లక్షల కోట్లు ఆగం చేయడానికి డబ్బులు ఉంటాయి. ఎవరైనా ఏదైనా అడిగితే కేసీఆర్ చేసిన అప్పులను గుర్తు చేస్తుంటారు అని ఆరు గ్యారంటీలు అని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు. ఉద్యమకారుల కుటుంబాలకు ఇవ్వడానికి మాత్రం చిల్లీ గవ్వ ఉండదు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడలు వంచి మీరైనా మా తరుపున పోరాటం చేసి అమరవీరుల కుటుంబాలకు ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా చూడాలని బత్తుల సోమయ్య కవితను కోరారు. వారి ఆవేదనను సానుకూలంగా విన్న కవిత మాట్లాడుతూ సోమన్న మీరు చెప్పిన ప్రతి విషయం నిజమే తప్పక మీ పక్షాన నిలబడతానని మరోసారి కలసి ఎలా ముందుకు వెళ్ళాలో కార్యాచరణ చేద్దామని హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యమకారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ జంపాని అంజయ్య తునికిపాటి చారి కుక్క సత్యం వడిత్యా రాజేష్ నాయక్ అంగిడి బిక్షం అశోక్ సింగ్ ఉల్లోజు వెంకన్న షేక్ అబ్జల్ బొలికొండ పాపయ్య కుర్రి ముత్తయ్య మంగీలాల్ ఎల్ రామస్వామి సీతమ్మ రామాంజనేయులు మీగడ రామారావు నేలపట్ల వీరబాబు కాలింగ్ గురవయ్య కె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు సారె, చీర

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో జరగాలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు. వాటికి మహిళలను




యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహించాలని, మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్డిఓ సాంబశివరావు, మున్సిపల్ కమీషనర్లు, మహిళాశక్తి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్

**వరంగల్ కలెక్టర్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం వరంగల్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాస్థాయి అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయోవృద్ధులను ఉద్దేశించి ఈ వయసులో ఎవరు అసహనానికి గురి కావద్దని కుటుంబంలో మరియు సమాజంలో ఉత్సాహంగా వారి సేవలను అందించాలని కోరడం జరిగింది. అలాగే ఆరోగ్యవంతమైన మరియు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడం కోసం ఈ తరం పిల్లలకి వయోవృద్ధుల అనుభవాలని అందించాలని, జిల్లాలో పైలట్ గా చేస్తున్న స్ఫూర్తి కార్యక్రమం గురించి వివరిస్తూ ఆసక్తి కలిగిన వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి జీవిత పాఠాలను పిల్లలకి అందివ్వాలని కోరారు.

ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు ఎక్కువగా ఉండడంతో వయోవృద్ధుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అట్టి రోజును వయోవృద్ధులు వినియోగించుకోవాలని సూచించారు.

జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి,డిఎల్ఎస్ఏ అడ్వకేట్ సురేష్, బ్రహ్మకుమారీస్ సరితా సిస్టర్, మల్లారెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపిఓలు, సూపర్వైజర్లు, జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు, జిల్లాలోని పలు వయోవృద్ధుల అసోసియేషన్ ప్రతినిధులు మరియు వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గండిపేట్ మండల్ అప్ప జంక్షన్‌లో సిపిఐ 100 సంవత్సరాల బస్సు జాత



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** సిపిఐ ఏర్పాటై 100సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్ కార్యదర్శి ఎస్ మల్లేష్ అధ్యక్షతన స్వాగతం పలకటం జరిగింది. దీనికి అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు రామస్వామి, రామకృష్ణ, రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రియాజ్ యాదగిరి, శంషాబాద్ మండల సెక్రెటరీ నర్రగిరి, లు పాల్గొన్నారు. అడుగులో అడుగేస్తూ, చిందుమీద చిందెస్తూ డప్పు వాహిద్యాలతో ఆటపాటలతో బస్సు జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాల భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఓరూరున సిపిఐ బస్సు యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్మికులను కర్షకులను ప్రజలను చైతన్య పరుస్తూ ఈ వంద సంవత్సరాల వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి సెక్రెటరీ చందు యాదవ్, మొయినాబాద్ మండల సెక్రెటరీ శీను, మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రభు ముదిరాజ్, సిపిఐ గండిపేట్ మండల కార్యవర్గ సభ్యులు శంకరయ్య, బాబురావు, శ్రీకాంత్,ప్రకాష్,పకీరమ్మ, స్వామి, కౌన్సిల్ సభ్యులు రాజు,శీను, బిక్షపతి గౌస్, మహేష్, రాజు, సిపిఐ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సంక్షేమం అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన

**ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన**

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్**




**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఆయన నివాసం వద్ద,పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు.ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని,అభివృద్ధిని అందిస్తుందని వివరించారు.

## జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా జిల్లా మహాసభలు డిసెంబర్ 4 , 5 తారీకులలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్నాయి కళకళ కోసం కాదు ప్రజల కోసం కళ ప్రగతి కోసం అంటూ ప్రజానాట్యమండలి సాంస్కృతి కోద్యమాన్ని నిర్వహిస్తోంది.అందులో భాగంగానే ఈ మహాసభలు జరుగుతున్నాయని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి బూరుగుల ప్రభాకర్ తెలిపారు. బుధవారం నాడు తాటిపాముల గ్రామంలో కారు పోతుల అంజన్న స్తూపం ముందు కరపత్రాన్ని విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు... గతంలో ప్రజానాట్యమండలి ఉమ్మడి రాష్ట్రంలో సాక్షరతా ఉద్యమం సారా నిషేధ ఉద్యమం నిరక్షరాస్యత నిర్మూలన ఉద్యమం మహిళ సాధికారత ఉద్యమాలు అట్లాగే నీటికాలుష్య నివారణ ఉద్యమాలు చేసిన ఘనత ప్రజా నాట్య మండలిదేని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కళాకారులను గ్రామీణ కళాకారులను వృత్తి కళాకారులను ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు ఆదుకోవాలని కళాకారులకు చేయూతనియ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. డిసెంబర్ 4 , 5 తారీకులలో జరిగే మహాసభలకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని అట్టి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారుపోతుల అంజన్న , సతీమణి పద్మ , పిఎన్ఎమ్ డివిజన్ నాయకులు మచ్చ నర్సయ్య, కందుకూరు రవి, కొమ్ము సోమయ్య , ఎర్ర రవి బందెల అబ్రహం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర సేవలు చిరస్మరణీయం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మొదటి భారత మహిళా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు ఇందిరా గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని సాగర్ రోడ్డుపై ఉన్న ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జీవితం ఎంతోమంది రాజకీయ నాయకులకు, మహిళా లోకానికి ఆదర్శమని అన్నారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన మిర్యాలగూడ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్స్ లబ్ధి దారులకు డిసెంబర్ 31 వరకు అర్హులకు అందజేస్తామని హామీ ఇచ్చారూ. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ మహబుబ్ అలీ, చిరుమరి కృష్ణయ్య, డి.స్కైల్యాబ్ నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, పొదల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, కె.బసవయ్య గౌడ్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.సలీం, డి.రవితేజ, నాగునాయక్, షేక్ అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు పరుచుకోవాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి. రజిని



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** విద్యార్థులు పుస్తక పఠనం చేయడం వలన జ్ఞానాన్ని మరియు సమయస్ఫూర్తిని పెంపొందించుకోవచ్చు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అన్నారు. వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, సైబర్ క్రైమ్స్, డ్రగ్ అబ్యూస్ గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు నల్సా 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, న్యాయవాది చందు నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోఠి ఆసుపత్రి నుండి నిండు గర్భిణీ మిస్సింగ్



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం , కాగజ్ ఘాట్ విలేజ్ నుండి భర్త శివకుమార్ మరియు తల్లి పారేష తో కలిసి నిన్న డెలివరీ కోసం కోఠి ప్రసూతి హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్వప్న (25).ఆసుపత్రి నుండి బయటకు వెళ్లిపోయిన గర్భిణీ స్వప్న,24 గంటల్లో డెలివరీ ఉండగా కనిపించకుండ వెళ్ళిపోవడంతో ఆందోళనలో కుటుంబ సభ్యులు.భర్త శివకుమార్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సుల్తాన్ బజార్ పోలీసులు తెలిపారు.

## నూనె గింజల పంట అవగాహన



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి:** ఈ రోజు అహ్మదిపూర్ గ్రామంలో నూనె గింజల పంటల సాగును పెంచలనే ఉద్దేశ్యంతో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ సీడ్ (ఎం ఎం ఇ ఒ–ఓ ఎస్) జాతీయ నూనె గింజల పథకము క్రింద ఎడిఎ గజ్వేల్ బాబు నాయక్ ఆధ్వర్యంలో ఉమేన్ ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజషన్ (డబ్బు ఎఫ్ ఓ) గజ్వేల్ ద్వారా పొద్దుతిరుగుడు విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎ డి ఎ బాబునాయక్ మాట్లాడుతూ రైతులందరూ పొద్దుతిరుగుడు పంట సాగుకు ముందుకు రావాలని కోరడం జరిగింది మరియు పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎఓ నాగరాజు ఎ ఎమ్ సి డైరెక్టర్ రామగౌడ్, ఆత్మ డైరెక్టర్ రాంచంద్రరెడ్డి ఎఇఒలు అంజలి, మాధవి, డబ్లు పి ఎఫ్ ఒ ప్రతినిధులు రవీంద్రచారి, కరుణాకర్, రైతులు పాల్గొన్నారు

# మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి

### ఆడబిడ్డ లకు సారెగా ఇందిరమ్మ చీర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి





**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన.సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకు న్నామన్నారు ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం

ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు

మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ మహిళా శక్తి కి నిదర్శనమని తెలిపారు. ఇందిరమ్మ పేరుతో రాష్ట్రం లోని మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చేపట్టారని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగడానికి మహిళలకు ఆకాశం రంగును సూచించే విధంగా నీలం రంగు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,

హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జోనా, డీపీవో లక్ష్మి రమాకాంత్, ఇతర అధికారులతో పాటు జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

### ఆరుట్లలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ అని ఆమె ఆశయాలను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు.పేదరిక నిర్మూలనకు, మహిళల సంక్షేమానికి ఆమె తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల మధ్యే కన్ను మూశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,మాజీ సర్పంచ్ లు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య,సుంకరి పండరీనాథ్,అనంగల్ల యాదయ్య,మేగవత్ మోహన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల వెంకటేష్,కావలి బుగ్గరాములు, గుడిమల్ల చంద్రయ్య,మారగోని మాసయ్య గౌడ్,మార సురేష్,అంతటి రాజుగౌడ్, మాధగోని జంగయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ,యూత్ కాంగ్రెస్ ఆరుట్ల అధ్యక్షులు దాసరమోని అశోక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, కంబాలపల్లి బుగ్గరాములు, బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్, బుట్టి జంగయ్య, హోటల్ శ్రీనివాస్,ఆర్ల శ్రీకాంత్,భాస్కర్ రైనా పాండాల, శ్రీనివాస్,బుడిగల పరమేష్ రావుల, నాగరాజు,మంకు ప్రవీణ్, అనంగల్ల రమేష్ లక్ష్మానాయక్,జిలమోని శ్రీనివాస్,అమంచ జగన్,ఎండి అశ్రఫ్,గౌరిగే కృష్ణ, పల్లె రాములు, ప్రజాగలం భూపాల్,తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం బాలల హక్కులను కాపాడుదాం

**వరంగల్, అక్షిత బ్యూరో:** బాలల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ బాలుర పరిశీలత గృహంలో బాలల సంరక్షణ యూనిట్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిడబ్ల్యుసి చైర్పర్సన్ వసుధ మాట్లాడుతూ బాలల బంగారు భవిష్యత్తు కాపాడడం కోసం చిన్నతనంలో ఇబ్బందులు ఎదుర్కొనేటువంటి పిల్లల విషయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి జీవనం మెరుగుపరిచేందుకు వారి అభివృద్ధి కోసం వారికి న్యాయం చేయడం కోసం చైల్డ్ వేరు వేరు కమిటీ కృషి చేస్తుందని బాలలపై




జరుగుతున్న నేరాలు అవమానాల పట్ల తమ దృష్టికి తీసుకువస్తే వారికి న్యాయం చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. బాల్య వివాహ,బాల కార్మిక వ్యవస్థ బాండెడ్ లేబర్, నిర్మూలన కోసం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని అన్నారు.

డిసిపిఓ ఉమా మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నామని ఎవరైనా పిల్లలు అనాధలుగా మిగిలి ఉండి జీవనం దుర్భరంగా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరపున వారికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు విద్యాబుద్ధులు కల్పించి వారికి సంరక్షించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్లు షాహిదా సుజాత మధు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను పట్టించుకోకపోతే ఉద్యమమే

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా (కేపీ)**

**తెలంగాణ వచ్చినా.. ప్రభుత్వాలు మారినా.**

**రాతమారని జర్నలిస్టుల బతుకులు**

**బీఆర్ఎస్ ..కాంగ్రెస్.. ఎవరొచ్చినా ఏమున్నది గర్వకారణం..?**

**జర్నలిస్టులు తెలంగాణ పోరాటం చేయలేదా.**

**అక్రిడియేషన్ కార్డులకు ఎందుకు ఇంత జాప్యం ఎందుకు..?**

**డీఈఓ చెప్పినా వినిపించుకొని విద్యాసంస్థలు.**

**జర్నలిస్టులను కరివేపాకులా నాయకులు వాడుతున్నారు**

**రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరుపై "జర్నలిస్టు కేపీ" సంచలన వ్యాఖ్యలు**

**రాజీలేని పోరాటాల ద్వారానే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం**

**చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం సమర్పణ**




**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం.. మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.. ప్రభుత్వాలు మారాయి.. కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు.. అంటూ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ) ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్ సైదులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడిన వ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా, కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓ తదితరులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తే హడావిడిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు.. కానీ ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు. మనము సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం.. కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు.. ఇక్కడ కూడా మన సమస్యలు మనమే చెప్పుకోవాలి.. మనమే రాసుకోవాలి.. అంతే తప్ప మనకు ఎవరు మద్దతుగా రారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.




**బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చూసేవాళ్ళు జర్నలిస్టుల గురించి గొప్పగా చెప్పుకుంటారని, కానీ వాస్తవంలోకి వస్తే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా జర్నలిస్టుల పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టు రాజేశ్వరి, షాద్ నగర్ జర్నలిస్టులు లక్కకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, నరేష్, రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, సలీం, కృష్ణ, వారణాసి జగన్, షకీల్, అశోక్, ఖాజా సోహెల్, శ్రీకాంత్, శ్రీనివాస్, భైరమోని మహేష్, అదేవిధంగా జిల్లాలోని ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, చేవెళ్ల, షాద్ నగర్, తదితర నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కుల వృత్తులను కాపాడాలని డిమాండ్

**జీడిమెట్లలో నాయి బ్రాహ్మణ సంఘం ధర్నా**

**సంఘీభావం వ్యక్తం చేసిన బీజేపీ**



**అక్షిత న్యూస్ / గాజులరామరం:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని పైప్‌లైన్ రోడ్ వద్ద బుధవారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఉద్రిక్తత నెలకొంది. "చీప్ అండ్ బెస్ట్" పేరుతో సాగుతున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్లు □49 లకు షేవింగ్ , □99 లకు కటింగ్ చేస్తూ స్థానిక నాయి బ్రాహ్మణుల సంప్రదాయ వృత్తిని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్నాకు సంఘీభావంగా హాజరైన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి మాట్లాడారు. స్థానిక వృత్తిదారుల జీవనోపాధిని కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జి.ఓ జారీ చేసి, కార్పొరేట్ సంస్థల అన్యాయ పోటీపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. "చీప్ అండ్ బెస్ట్ వంటి సంస్థలు స్థానిక కార్మికుల ఉపాధిని ప్రమాదంలోకి నెడుతున్నాయిబీ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి" అని భరత్ సింహ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు, సిద్దిరాములు, చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్. వెంకట్, చైర్మన్ గడ్డం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలని గ్రంథాలయాలలో విస్తృతమైన పరిజ్ఞానం కలిగే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. నిన్న ఖమ్మంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజు విశిష్ట అతిథిగా డిఈవో చైతన్య జైని హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సర్వసాలని పుస్తకాలు వార్త పత్రికలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఖమ్మం నగరం కి చెందిన పలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు సెక్రటరీ ఇమామ్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ సిహెచ్ శ్రీనివాస్ ఎస్ లలిత కుమారి అఖిల్ సుమలత విజయ కుమారి నాగలక్ష్మి రవిబాబు భూక్యా బాబు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన నాయకురాలు, భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలంధించిన స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, సామేలు, మహిళా నాయకురాలు కనపర్తి కుమారి, సరోజినీ,సత్తుపల్లి పట్టణం, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## భగవద్గీత పఠనంలో అసమాన ప్రతిభ

**బంగారు పతకం సాధించిన వేణునూతుల మౌనిక**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన వేణునూతుల మౌనిక భగవద్గీత పఠనం లో తన అసమాన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. వివరాలలోకి వెళితే బేతుపల్లి గ్రామానికి చెందిన అంకమ్మ తల్లి ఆలయ అర్చక స్వామి ధర్మపత్ని అయిన వేణునూతుల మౌనిక భగవద్గీత లోని 18 అధ్యాయాల లోని 700శ్లోకాలను,కంఠస్థం చేసింది. ఇటీవల ఆన్లైన్ లో నిర్వహించిన పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈ బంగారు పతకాన్ని మౌనిక మైసూరు దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా స్వీకరించనున్నట్లు ఆమె తెలియచేసారు. ఈ విజయాన్ని తన గురువు అయిన మాదుగుల రమ్యకు అంకితం చేస్తున్నట్లు తెలియచేసారు. ఈ సందర్భంగా బేతుపల్లి గ్రామస్థులు మౌనికకు అభినందనలు తెలిపారు.

## తూంకుంట మున్సిపల్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**సుమారు 87 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** తూంకుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ పాల్గొని పలు వార్డుల్లో సుమారు 87 లక్షల తో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు లో 21 లక్షల తో సీసీ రోడ్డు, 6వ వార్డు లో 14 లక్షల తో సీసీ రోడ్డు, 7వ వార్డు లో 27 లక్షల తో సీసీ రోడ్డు, అదనంగా 16 లక్షలతో మరో సీసీ రోడ్డు, 9 లక్షల 50 వేల రూపాయలతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ అభివృద్ధి పనులు పూర్తవుతాయంటే,తూంకుంట మున్సిపాలిటీలో రహదారి సౌకర్యం, నీటి పారుదల వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రతి కాలనీకి అభివృద్ధి చేసేలా కృషి చేస్తామన్నారు. తూంకుంటలో మరిన్ని పనులను త్వరలోనే చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి రమేశ్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, రామాలయం చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల దురహంకారంతోనే రాజశేఖర్ హత్య

**కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే**

**మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాములు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మొయినాబాద్, షాద్ నగర్ పోలీసుల నిర్లక్ష్యం కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయ క్రూరత్వానికి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ హత్య జరిగిందనీ తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశు రాములు అన్నారు

బుధవారం మిర్యాలగూడ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా సజీవదహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉన్న బాధితుడి కుటుంబాన్నే మొయినాబాద్ షాద్ నగర్ పోలీసులు బాధితులను బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు గానీ, సీఎం గాని వ్యవహారంపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిందితులను కఠినంగా శిక్షించకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడించడానికి వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రత్యేకంగా కులాంతర వివాహిత రక్షణ చట్టం కోసం నిర్వహించాలని డిమాండ్ చేశారు. హిందూ ధర్మం పేరుతో ప్రతీ రోజు మత విద్వేషాలు రెచ్చగొట్టే కేంద్రమంత్రి బండి సంజయ్ ఎల్లంపల్లిలో ఎర్ర రాజశేఖర్ ను ముస్లింలు, క్రైస్తవులు చంపలేదని అగ్రకుల హిందువులు చంపితే దళితుడు మరణించారని చెప్పారు. 142 కుల దురహంకార హత్యల్లో బిజెపి కేవలం ఒకే చోట మాత్రమే స్పందించిందన్నారు. అక్కడ కూడా తమ రాజకీయ లబ్ధి కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే ప్రయత్నం చేసిందని, మిగతా 141 కుల దురహంకార హత్యల్లో నిందితుల తరఫున బిజెపి నిలబడిందన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

కార్యక్రమంలో కెవిపిఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య బొంగరాల వెంకటయ్య ప్రజానాట్యమండలి డివిజన్ అధ్యక్షులు పోలేని నాగేష్ మిర్యాలగూడ మండల ప్రజానాట్యమండలి కార్యదర్శి కుమ్మరి సైదులు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పుట్టల సైదులు దానేలు, దళిత యువకులు రెమడాల రమేష్ దైద మనీ పాల్గొన్నారు.

# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

**భారీగా హాజరైన అభిమానులు**

**విజయవంతమైన రక్తదాన శిబిరం**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.బుదవారం రాచాల జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్థ ఆర్గనైజేషన్ మరియు రాచాల యుగంధర్ బీసీ పొలిటికల్ జెఏసి సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు.

జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ గారికి శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ.సందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఏసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు.

పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు.

అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తామని స్పష్టం చేశారు.స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు.

అంతకుముందు ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, దేవర శివ, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్ , సూగూరు రాజశేఖర్, సితార వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, రంగస్వామి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# ఆడ బిడ్డలకు సారే, చీర, పెట్టడం తెలంగాణ సాంప్రదాయం

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి**

**త్వరలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి:** ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించమని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ చీరల పంపిణీ పై వివిధ జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందిరమ్మ చీరల పంపిణీ



ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో చేపట్టాలని సూచించారు. మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టిందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు, వాటికి మహిళలను యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని, ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తోందని, పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని,మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు, మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, పిడి డిఆర్డిఎ శ్రీలత, డిపిఓ సురేశ్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, పిడి మెప్మా వెంకట నారాయణ, జిల్లాలోని వివిధ మండలాల మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ చీరలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకొని పంపిణీ చేయాలని, చీరల పంపిణీ కార్యక్రమం విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించి వారిని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని, ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చీరల పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** ఆపదలో ఉండి వైద్య పరీక్షలు చేయించుకోవాలనే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్ పేట్ మండలం మురహరిపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి భూమి రెడ్డి కి మంజూరైన 19 వేల 500 చెక్కు, యాదారం గ్రామానికి చెందిన చిటుకుల ఆంజనేయులు కు మంజూరైన 34వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారుడికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూసుఫ్ బాబా, హనుమాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రంగా రెడ్డి జిల్లా యువజన ఉత్సవాలు-2025

**రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు**

**కళాశాల ప్రిన్సిపల్ రాధిక,**

**సాహిత్య, సాంస్కృతిక విభాగ కన్వీనర్ చింతల రాకేష్ భవాని**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లా యువజన సర్వీసులు,క్రీడల శాఖ వారు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా యువజన ఉత్సవాలు 2025 " పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు సాహిత్య, సాంస్కృతిక విభాగాల్లో చక్కని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక, సాహిత్య , సాంస్కృతిక విభాగ కన్వీనర్ తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవానిలు తెలియజేశారు. కథారచన లో టీనా కుమారి (బీఎస్సీ ప్రథమ సంవత్సరం) మొదటి బహుమతి , కవితా రచన లో సాయి కృప (బీకాం ప్రథమ సంవత్సరం) ద్వితీయ బహుమతి, చిత్రలేఖనంలో రజిత(బీకాం ప్రథమ సంవత్సరం) ద్వితీయ బహుమతులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక యువజన ఉత్సవాల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మరియు వారిని ప్రోత్సహించిన కళాశాల సాహిత్య సాంస్కృతిక విభాగ కన్వీనర్ , తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని లను అభినందించారు. మునుముందు మరెన్నో విజయాలు సాధించాలని కోరారు.సాహిత్య సాంస్కృతిక విభాగ కన్వీనర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని మాట్లాడుతూ సాహిత్య ,సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులు గతంలో రాష్ట్రపతి నిలయం వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పోటీలో బంజారా నృత్య విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీకి

# మాస్టర్ ప్లాన్ అవసరం





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి మున్సిపాలిటీనిపెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ అవసరమని, దాని రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులు, స్టేట్ హోల్డర్లు అవసరమైన వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో డీటీసీపీ అదనపు సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి సంబంధిత శాఖల అధికారులకు, పట్టణంలోని లైసెన్సుడు టౌన్ ప్లానర్లకు వనపర్తి మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ అవసరమని అన్నారు. అమృత్ 2.0 పథకం కింద వనపర్తి మున్సిపాలిటీ లో జీఐఎస్( భౌగోళిక సమాచార వ్యవస్థ ) ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధ శాఖలు 15 రోజుల్లో అందించాలన్నారు. పట్టణ ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని, రాబోయే 20 ఏళ్ళ వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్ అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలు ప్రణాళికాబద్ధంగా అందించాలన్నారు. డిటిసిపి అదనపు సంచాలకులు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద 50 వేల నుంచి 90 వేల జనాభా కలిగి ఉన్న వనపర్తి మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ అమలు కోసం గత ఏడాది నవంబర్లో డ్రోన్ ఫ్లై తో పాటు, సోషియో ఎకనామిక్ సర్వే చేపట్టడం జరిగిందని చెప్పారు. మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారి అవసరాలకు బట్టి మాస్టర్ ప్లాన్ అమలు చేయడం ముఖ్యమని తెలిపారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన కోసం సంబంధిత శాఖల అధికారులు 15 రోజుల్లోగా వనపర్తి మున్సిపల్ కమిషనర్ కు నిర్దేశించిన ఫార్మాట్ లో సమాచారాన్ని అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో పాటు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, లైసెన్సు టౌన్ ప్లానర్లు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న నోముల కార్తీక్ గౌడ్





**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల గ్రామంలో ఎంతగానో ప్రసిద్ధిగాంచిన రెండవ కాశీగా పిలవబడే శ్రీ శ్రీ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి – బుగ్గజాతరలో ఇంజాపూర్ గ్రామ వాస్తవ్యులు నోముల దయానంద్ గౌడ్ కుమారుడు తెలంగాణ రాష్ట్ర యువనాయకులు నోముల కార్తీక్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారితో పాటు పూజ కార్యక్రమంలో బత్తుల ప్రమోద్ గౌడ్, మల్లెల ప్రేమ్, నియోజకవర్గ యువనాయకులు కొత్తపల్లి సాయి గౌడ్, పొలమోని శ్రీకాంత్, రాఘవేందర్, ఆమంచ రంజిత్, లడ్డు, యశ్వంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

**జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్**



**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** వయో వృద్ధులను మనందరం గౌరవించుకోవడం బాధ్యత అని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి డీఆర్వో వై.వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం. ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పెన్షనర్స్.ను జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డీఆర్వో వై. వి.గణేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. వయో వృద్ధులను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. నిరాదరణ గురవుతున్న వయోవృద్ధుల కొరకు ఓల్డేజ్ హోమ్స్ ఉన్నాయని, అలాగే తల్లి తండ్రులని పట్టించుకోని వారి పిల్లలపైన తల్లి తండ్రుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్డీవో ట్రిబ్యునల్ ద్వారా వయో వృద్ధులను పట్టించుకోని పిల్లల నుండి రూ. 10 వేల వరకు నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులకు వయో వృద్ధులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిషనల్ డిఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సీడీపీఓలు విశ్వజ, స్వరూప, ఉమ, సూపర్వైజర్స్, ఎఫ్ ఆర్ వో రవికృష్ణ, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, డిజేబుల్ హాస్టల్ వార్డెన్ శ్వేత, ఉష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజశ్వి, రజిత, రాజేష్,స్టాఫ్ నర్స్ సుమలత ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ ప్రభాకర్ రెడ్డి, రామమూర్తి, నర్సయ్య,నర్సింహులు, సమ్మయ్య, అసోసియేషన్ దేవాచారి,యుగేందర్, రాజేందర్, పీఎల్ఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు

# ఫీజు రాయితీ ఇవ్వాలి

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం**

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి**

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి జర్నలిస్టులకు స్పష్టమైన హామీ**

**త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం**



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు.

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి....**

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభచాటిన గీతం విద్యార్థులు

**వివిధ క్రీడలలో బంగారు రజత పతకాలు కైవసం**

**అభినందించిన గీతం ఉన్నతాధికారులు**






**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సంస్థకు కీర్తిని తెచ్చి పెడుతున్నారు.ఆయా ఈవెంట్లలో పతకాలను గెలుచుకుని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.చెన్నైలోని జేఎన్‌ఎల్ఎస్ లో జరిగిన 'ది చీఫ్ మినిస్టర్స్ ట్రోఫీ గేమ్స్'రాష్ట్ర స్థాయి పోటీలలో సీఎస్ఈ తొలి ఏడాది విద్యార్థి మందలపు శ్రీశాంత్ స్ట్రీట్ ఫైటర్ 6లో రజత పతకాన్ని సాధించారు.మరో అద్భుతమైన విజయంలో,బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి రుషికేశ్ మార్కా,

హైదరాబాదులోని హైటెక్ సిటీలో నిర్వహించిన వీవైబీ యాక్టివ్ సీనియర్ టోర్నమెంట్ 2025–26లో (బ్యాడ్మింటన్) పురుషుల సింగిల్స్ లో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.అదే టోర్నమెంటులో పురుషుల డబుల్స్ లో బీబీఏ (ఎఫ్ఎం) తొలి ఏడాది విద్యార్థి ఆయుష్ తో కలిసి రజత పతకాన్ని కూడా సాధించారు.వీటిని అదనంగా, ఇటీవలే బీ.ఆర్క్.మొదటి సంవత్సరం విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల,భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీలలో 18 ఏళ్ల బాలికల రాష్ట్ర జట్టు ఈవెంటులో బంగారు పతకాన్ని గెలుపొందిన విషయం విదితమే.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి,డైరెక్టర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ డీన్–కోర్ ఇంజనీరింగ్,ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్,క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి విజేతలను అభినందించడంతో పాటు వారి నిబద్ధత,కృషి,క్రీడా నైపుణ్యాన్ని ప్రశంసించారు.ఈ విజయాలు విభిన్న అథ్లెటిక్ విభాగాలలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడానికి,యువ ప్రతిభను పెంపొందించడానికి గీతం అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

# రైతుల మేలుకే కేంద్రాలు

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ నియోజకవర్గంలోనీ అడవిదేవులపల్లి మండలం ఉల్సాయిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ధాన్యం తేమ శాతాన్ని చూసి కాంటా వేసి ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ఉల్సాయిపాలెం గ్రామ రైతులు ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. అలాగే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తీసుకోవాలని అన్నారు.

ప్రజా ప్రభుత్వం రైతు, రుణమాఫీ, రైతు భరోసా పథకాల ద్వారా రైతన్నలకు అండగా నిలిచిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, తహసీల్దార్ రాగ్యానాయక్, మండల వ్యవసాయాధికారి గుర్రం సరిత పాల్గొన్నారు.